AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

Cir.No.15/2023/SP/TS Date: 27-03-2023

# బాలవికాస్ విద్యార్థులకు వేసవి శిబిరం (రాష్ట్రస్థాయి)

(2023 ఏప్రిల్ 29 నుండి మే 4వ తేదీ వరకు – శ్రీ సత్యసాయి విద్యా విహార్, హైదరాబాద్)

ఆత్మీయ జిల్లా/ కార్య నిర్వాహక అధ్యక్షులకు,
ప్రేమపూర్వక సాయిరాం.

భగవాన్ బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ విద్యా విభాగం వారి ద్వారా 2023 ఏప్రిల్ 29 సాయంకాలం 6 గంటల నుండి 2023 మే 4 వ తేదీ మధ్యాహ్నము 2 గంటల వరకు 8, 9, 10 వ తరగతి బాలవికాస్ విద్యార్థులకు శ్రీ సత్యసాయి విద్యా విహార్, బాగ్ అంబర్ పేట, హైదరాబాద్ నందు "భారతీయ సంస్కృతి – ఆధ్యాత్మికత" అను అంశంపై రాష్ట్ర స్థాయి వేసవి శిబిరం నిర్వహించబడును. (రిజిస్ట్రేషన్.. ఏప్రిల్ 29 సాయంకాలం 4 గంటల నుండి 5 గంటల వరకు)

ఈ శిబిరం పూర్తిగా రెసిడెన్షియల్. బాలబాలికలలో భారతీయ సంస్కృతిపై అవగాహన కల్పించడమే కాక, నిత్యజీవితంలో ఆధ్యాత్మికతను, మానవతా విలువలను పాటించు విధంగా ఉత్సాహ ప్రోత్సాహాలు అందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.

పై అంశములతో పాటు, soft skills, life skills, arts అంశములు స్పృశింపబడును. ఆంగ్లము మరియు తెలుగు భాషలలో బోధన కొనసాగును.

ప్రతి జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు నలుగురు బాలురు, నలుగురు బాలికలు (మొత్తము 8) పంపించవలెను. ప్రతి జిల్లానుండి ఇరువురు గురువులను (ఒక పురుషుడు, ఓక మహిళ) విద్యార్థులతో పాటు తప్పక పంపించగలరు. వేసవి శిబిరం పూర్తి అయిన తర్వాత, తమ స్వగ్రామానికి / సమితికి వెళ్లి ఈశ్వరాంబ దినోత్సవ వేడుకలలో, మాతృపూజలో విద్యార్థులు పాల్గొనవచ్చు.

ఈ శిబిరములో పాల్గొను విద్యార్థుల తరపున వారి తల్లిదండ్రులు / సంరక్షకులు సంతకం చేసి, బాలవికాస్ గురువు ద్వారా ఆమోదం తెలియపరచుట తప్పనిసరి. సంబంధిత అప్లికేషన్ పత్రము జతపరచబడినది.

విద్యార్థుల వివరములు పూర్తిచేసి, తల్లిదండ్రుల సంతకంతో ఉన్న అప్లికేషన్ పత్రము జిల్లా అధ్యక్షుల ద్వారా రాష్ట్ర విద్యా విభాగమునకు **balvikasts@gmail.com** కు **2023** ఏప్రిల్ **20**వ తేదీ సాయంకాలం **5** గంటల లోపు పంపించవలసి ఉంటుంది. గడువు ముగిసిన తర్వాత వచ్చిన అప్లికేషన్లు స్వీకరించబడవు.

కొన్ని జిల్లాల నుండి పిల్లలు పాల్గొనడానికి సుముఖత వ్యక్తం చేయని యెడల, రాష్ట్ర అధ్యక్షుల వారి అనుమతితో ఆసక్తి గల ఇతర జిల్లాలకు ఈ అవకాశం ఇవ్వబడును.

మరిన్ని వివరాలకు రాష్ట్ర విద్యావిభాగ సమన్వయకర్తలు శ్రీమతి పి.గంగా ఇందిర **(9290075720)** లేదా శ్రీ హరినాథ్ రెడ్డి **(9618972567)** గార్లను సంప్రదించగలరు.

జిల్లా అధ్యక్షులు, జిల్లా విద్యావిభాగ సమన్వయకర్తలు ఈ విషయముపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి సంఖ్యలో నలుగురు బాలురు, నలుగురు బాలికలు మొత్తము **8** మంది విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని మనవి.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు

**Sri Sathya Sai Seva Organisations- Telangana**
**Sri Sathya Sai Bal Vikas**

**SUMMER COURSE IN INDIAN CULTURE & SPIRITUALITY**
Venue : Sri Sathya Sai Vidya Vihar High School , Hyderabad ( Residential)
Application form

| Sl.no | Particulars | Details |
|---|---|---|
| 1 | Name of the Student | |
| 2 | Father's Name | |
| 3 | Age | |
| 4 | Gender | |
| 5 | Residential Address | |
| 5 A | District | |
| 6 | Telephone Number | |
| 7 | Email Id | |
| 8 | Repeat Email Id | |
| 9 | Name of School / College | |
| 10 | Class of Study | |
| 11 | Please mention what you expect from this Summer Course in 1 or 2 sentences | |
| 12 | Emergency Contact No | |
| 13 | Guru Name and Mobile No | |

Date

Place

Signature of Parent                Participant